సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 41 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 24.05.2025



## కొనుగోలు కేంద్రాలు, ఫెర్టిలైజర్స్‌పై

# కలెక్టర్ నజర్

- కొన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి
- విత్తనాలను అధిక ధరలకు అమ్మొద్దు
- పాలకుర్తిలో ముమ్మర తనిఖీలు చేసిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :**

ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఫెర్టిలైజర్ షాపులపై జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆయన ముమ్మర తనిఖీలు చేపట్టారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, విత్తనాలకు అధిక ధరలకు విక్రయించరాదని, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని ఈరవెన్ను, గూడూరు గ్రామాల పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఈ రెండు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తి చేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం అదే మండల కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, అలాగే శ్రీసుధ ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్,



కొనుగోళ్ల రిజిస్టర్లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టిక బోర్డును పరిశీలించారు. రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రశీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులకు తానే స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఎక్కడ కొన్నారు? ఎంతకు కొన్నారు? విత్తనాలకు అదనంగా నగదు ఏమైనా చెల్లించారా? ఈ విత్తన రకమే అని ఎలా తెలిసింది? గత సీజన్ లో ఏం వేశారు? రాబడి ఎంత వచ్చింది? బీటీ 3 రకం విత్తనాల అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నాయా? అలాంటి వాటిని కొనుగోలు చేశారా? వంటి వివరాలను అడిగారు. తదనంతరం మండలంలోని బమ్మెర గ్రామ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో రాములు, ఆర్ఐ రాకేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### బాల్యం నుంచే సన్మార్గంలో నడపాలి

3

- వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్



### ఎంపిక ప్రక్రియలో వేగం పెంచాలి

2

- అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్




### పేదల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్..

3

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం

General News



# ఎంపిక ప్రక్రియలో వేగం పెంచాలి

- **అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్**

**జనగామ, మన చౌరాస్తా :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ప్రక్రియ వేగంగా జరగాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస పథకం, శానిటేషన్,గ్రామీణ ఉపాధి హామీ పథకం కి సంబంధించిన వివిధ అంశాలపై ఎంపీడీఓ లు, ఎంపీవోలు, ఏపీఓ లతో శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ కలెక్టరెట్ లోని వీసీ హాల్ నుంచి జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రాజీవ్ యువ వికాసానికి సంబంధించి ఈ నెల 28 లోపు మండల స్థాయి కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి.. జిల్లా స్థాయి కమిటీకి నివేదికలను పంపించాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి వెరిఫికేషన్ పూర్తి చేసి ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి కూలీలకు కనీస వేతనం విధిగా పెంచాలని, మెటీరియల్ పనులకి సంబంధించిన పౌల్ట్రీ, గోట్స్ షెడ్స్ తదితర వాటికి ఎంపీడీఓ లు త్వరగా మంజూరు తీసుకోవాలన్నారు జల్ సంచయ్ జన్ భగీదారీలో భాగంగా నీటి వనరుల పరిరక్షణకి తీసుకున్న చర్యలను వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలన్నారు. అలాగే ప్రతీ గ్రామంలో ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ గురించి మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీ లు ఉదయం 9 గంటల లోపే రిపోర్ట్ చేయాలన్నారు. తడి, పొడి చెత్త ని వేరు చేసి సరిగ్గా నిర్వహణ చేయాలని గ్రామ పంచాయతీలలో అన్ని రికార్డ్ లు సరిగ్గా ఉండాలని, జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పంచాయతీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా పంచాయతీ సెక్రటరీ విధులకు గైర్హాజరు అయితే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో, డీపీవో, ఎల్ఎండీ తదితరులు పాల్గొన్నారు.



# ఫైర్ సేఫ్టీపై అవగాహన ఉండాలి

- **వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్**

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజలకు ఫైర్ సేఫ్టీపై అవగాహన ఉండాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో షాపింగ్ మాల్స్, బస్ స్టాండ్, పటాకుల దుకాణాల్లో తనిఖీ పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలా స్పందించాలో, అక్కడ ఉండే ఫైర్ సేఫ్టీ పరికరాలు ఎలా వాడాలో మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీపీ చేతన్ నితిన్, జనగామ సీఐ దామోదర్ రెడ్డి, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## మంత్రి వెంకటరెడ్డికి ఆశీర్వచనం

**నల్లగొండ, మన చౌరాస్తా :** రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులచే ఘనంగా ఆశీర్వచనం చేశారు. అనంతరం గజమాల, జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తేలుకుంట్ల శ్రీనివాస్, ఆలంపల్లి చంద్రశేఖర్, శ్రీపాద వల్లబ్ తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులకు శుభాకాంక్షలు

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ కాంగ్రెస్ పార్టీ ఏస్సీ సెల్ అధ్యక్షులు గనిపాక మహేందర్ అన్న కూతురు వివాహ శుభకార్యానికి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి హాజరయ్యారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడత రవి యాదవ్, వెంకట్ తదితరులు ఉన్నారు.



## మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో పుణ్యలోక మాత మహారాణి అలియా భాయ్ హోల్కర్ జయంతి ఉత్సవాలు బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కత్తుల లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్‌తో కలిసి స్థానిక సూర్యాపేట రోడ్‌లో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించారు. పిల్లలకు స్కిల్ డెవలప్మెంట్ గురించి పలు విషయాలను వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మొన్న జరిగిన పాకిస్తాన్, భారత్ మధ్య యుద్ధ వాతావరణంలో మహిళలే ముందుండి నడిపించారని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, డాక్టర్ కల్లాల్ భిక్షపతి, తోకల ఉమారణి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు అనిల్ గౌడ్, మాలతి, హరీష్, హరి ప్రసాద్, సంతోష్, నవీన్, రఘునాథపల్లి మాజీ మండల అధ్యక్షుడు మంద వెంకటేష్ యాదవ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

Local News

# పేదల కష్టాలను తీర్చే పార్టీ కాంగ్రెస్

■ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం



**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి పాటుపడుతున్న పార్టీ కాంగ్రెస్ అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 42 మందికి కల్యాణలక్ష్మి, 13 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఒక్క రఘునాథపల్లి మండలంలోనే ఏడాదిన్నర కాలంలో 400 మంది లబ్ధిదారులకు సుమారు రూ.4 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పై 8 లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆదాయనికి మించి ఖర్చులు ఉండడం వల్ల ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతులకు రూ.21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలు పండించే రైతులకు క్వింటాకు రూ.500 బోనస్, ఎకరానికి రూ.12 వేల రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పిస్తుందని అందులో భాగంగానే మహిళకు ఫ్రీ బస్ సౌకర్య, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను మహిళలకు అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఇప్పటికే రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి నిత్యం కృషి చేస్తున్నాని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డీప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డీవో, తహసీల్దార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బొడ్రాయి వేడుకల్లో కడియం

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** మండలంలోని బాంజీపేటలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవతల కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని, గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బాల్యం నుంచే సన్మార్గంలో నడపాలి

■ డీసీపీ రాజమహేంద్ర నాయక్



**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులను బాల్యం నుంచే సన్మార్గంలో నడిపించాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మోహనకృష్ణ భార్గవ నేతృత్వంలో నిర్వహిస్తున్న బాల సంస్కార శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీ రాజమహేంద్ర నాయక్, ప్రముఖ సైకాలజిస్ట్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, వి.హెచ్.పి వరంగల్ విభాగ్ కార్యదర్శి నందాల చందర్ బాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 125 మంది విద్యార్థులు, వందకు పైగా తల్లిదండ్రులు పాల్గొన్నారు. 11 రోజుల పాటు శిక్షణలో ఆధ్యాత్మిక, ధార్మిక, చారిత్రక, నైతిక విషయాలను, భారతీయ వైభవం, మహనీయుల చరిత్రలు వంటి ఎన్నో అంశాలను బోధించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు అభినందన పూర్వక ప్రశంసా పత్రాలను అందజేశారు. భగవద్గీత, హనుమాన్ చాలీసా, పెన్నులు, పెన్సిల్ వంటి అనేక బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మహేంద్రనాయక్ మాట్లాడుతూ విద్యార్థులను బాల్యంలోనే సన్మార్గంలో సత్యం ధర్మం వైపునకు నడిపేందుకు మార్గనిర్ధేశం చేయడానికి ఇలాంటి శిక్షణలు ఎంతో దోహదపడతాయన్నారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులను, వారిని ప్రోత్సాహించిన తల్లిదండ్రులను అభినందించారు. వారు ఉన్నత లక్ష్యాలు, ఉన్నత విలువలతో, నైతిక విలువలతో సమాజంలో గొప్ప కీర్తి ప్రతిష్ఠలు పొందాలని ఆకాంక్షించారు. మోహనకృష్ణ మాట్లాడుతూ సనాతన వైదిక సంస్కృతీ సాంప్రదాయాలను పరిరక్షించాలని, పదిలంగా నవతరానికి అందించాలనే కాంక్ష్యతో ఈ బాల సంస్కార శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతీ రోజు ఒక ప్రముఖ వక్తతో సందేశం, బోధన అందించామని, విద్యార్థుల తల్లిదండ్రులు, దేవాలయ కమిటీ అందరి సహాకారంతోనే ఇంతటి విజయం సాధించామని తెలిపారు. కార్యక్రమంలో మైలారం శ్రీనివాస్, చిలువేరు హర్షవర్ధన్, ఉల్లెంగుల రాజు, ఝాన్సీ, అంబటి బాలరాజు, పాశం శ్రీశైలం, యెలసాని కృష్ణమూర్తి, కుందారపు బైరునాథ్, కూచిపూడి కిరణ్ ఆచార్య, నాగరాజు రెడ్డి, ఉమాకర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, అకివేలు, జ్యోతి, వరలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలపై

# నమ్మకం పెంచాలి

**నర్మెట, మన చౌరాస్తా :** మండలంలోని వెల్దండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును రాష్ట్ర విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ జి.ఉషారాణి, జనగాం జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, వయోజన విద్య సమన్వయ కర్త విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి ఎం.ఐలయ్య, సమ్మర్ క్యాంపు ఇన్‌చార్జి అంజిరెడ్డి శుక్రవారం సందర్శించారు. ప్రతి విద్యార్థి వేసవి శిబిరాన్ని వినియోగించుకోవాలని రాష్ట, జిల్లా స్థాయి అధికారులు పేర్కొన్నారు. నర్మెట మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో జరుగుతున్న ఐదు రోజుల టీచర్ల శిక్షణ కార్యక్రమాలను అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి, డీఈవో భోజన్న, ఎంఈవో ఐలయ్య పర్యవేక్షించారు. ప్రతి టీచర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాలని అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు పట్టుకొమ్మలాంటి వారని వారిపైనే ప్రభుత్వ పాఠశాలలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 2025-26 విద్యా సంవత్సర ప్రభుత్వ నూతన పాఠ్య పుస్తకాలను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు అందించారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన స్కూల్ యూనిఫామ్స్ ను కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చట్టానికి లోబడి నడవాలి

**ముస్లిం డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు జమాల్ షరీఫ్**

**జనగామ, మన చౌరాస్తా :** ముస్లింలు ఎవరు కూడా ఆవుల వధించి బక్రీద్ పండుగను జరుపుకోవద్దని జనగామ జిల్లా ముస్లిం డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు, న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు. ఆవు బలి నిషేధ చట్టం అమల్లో ఉన్నందున ముస్లింలు అంతా చట్టప్రకారం నడుచుకోవాలని కోరారు. ప్రభుత్వం విధించిన చట్టంలోని నిబంధనల ప్రకారం , ఆవు మాంసాన్ని విక్రయించిన, కొనుగోలు చేసినా, వధించిన చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. మరో మతం పూజించే జంతువులను వధించి వారి మనోభావాలను దెబ్బతీయ వద్దని కోరారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకోవాలని జమాల్ షరీఫ్ కోరారు. కార్యక్రమంలో అలీమొద్దీన్, అఫజ్, అబ్దుల్లా, మీయాన్ భాయ్, మౌళానా అన్సర్, బాబా, జహింగిర్, షకీల్, హమద్ తదితరులు పాల్గొన్నారు.

# wanted

## విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

**manachourasta@gmail.com**

**8555800812** **9676400812**

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

*The Complete News way*